**డిమాండ్ ప్రామిసరీ నోట్ (లోన్ అకౌంట్ నెం.....)**

| | |
|---|---|
| **రూ........../-** | **తేదీ:...........** |

డిమాండ్ చేసినప్పుడు నేను ........ కంపెనీ చట్టం, 1956 కింద నమోదైన కంపెనీ యూనిమనీ లేదా ఆర్డర్ చేసినప్పుడు దాని ఆఫీస్/బ్రాంచ్‌లో ....... రూపాయలు ........................... ను ఇక్కడ పొందుపరిచిన తేదీ నుంచి వడ్డీని ..... % ఏడాదికి చొప్పున నెల/త్రైమాసికం/వార్షిక లెక్కన, ఒకవేళ తీసుకున్న మొత్తానికి డీఫాల్ట్ అయిన పక్షంలో అది కూడా కలిపి చెల్లిస్తానని నేను హామీ ఇస్తున్నాను.

Signature Across the Stamp

Revenue Stamp Rs.1/-

**పేరు, సంతకం : .......**

**నియమ నిబంధనలు**

1. రుణగ్రహీత ఇస్తున్న డిమాండ్ ప్రామిసరీ నోట్‌లో పేర్కొన్న రీతిలో ఈ రుణానికి పైన కనిపిస్తున్న ఫిక్స్డ్ వడ్డీ రేటు ఉంటుంది. అంతే కాదు కంపెనీ ఇన్సిడెంటర్ ఛార్జీలు కూడా ఉంటాయి, దానిని ఎప్పటికప్పుడు రుణగ్రహీతకు కంపెనీ తెలియజేస్తుంది. దీని కోసం సంవత్సరాన్ని 360 రోజులుగా పరిగణించడం జరుగుతుంది.

2. వ్యవసాయేతర అవసరాల కోసం ఈ రుణం జారీ చేయడమైనది. ఆభరణాలను కంపెనీ 22 క్యారెట్ స్వచ్ఛతతో లెక్కిస్తుంది. ఎప్పుడైతే ఆభరణాల స్వచ్ఛత 22 క్యారెట్ల కంటె తక్కువుంటుందో, అట్టి దానిని లెక్కించేందుకు 22 క్యారెట్లుగా మార్చడం జరుగుతుంది. కాని రుణమొత్తం ఎట్టి పరిస్థితుల్లోనూ తాకట్టు పెడుతున్న బంగారం విలువలో 75% కి మించి ఇవ్వడం జరగదు. రుణ మొత్తం, బంగారం బరువు, ప్రతీ గ్రాముకు నిర్ణయించే రేటు అన్ని కూడా ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కంపెనీ నిర్ణయం తీసుకుంటుంది, అవే తుదిగా పరిగణించడబడతాయి. రుణగ్రహీత ఎంచుకునే స్కీమును బట్టి చెల్లింపు జరిగిన తేదీ నుంచి రుణవ్యవధి 3 నుంచి 36 నెలలుగా ఉంటుంది. ఆ స్కీముకు సంబంధించిన నిర్దిష్ట నిబంధనలతో పాటు సాధారణ నిబంధనలకు కూడా రుణగ్రహీత కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

3. రుణగ్రహీత వడ్డీ చెల్లించే స్థితిలో లేరని లేదా తీసుకున్న రుణం మొత్తం తిరిగి చెల్లించే పరిస్థితిలో లేరనే అనుమానం లేదా సమాచారం కంపెనీకి అందిన పక్షంలో సహేతుకమైన నోటీసు జారీ చేసి ఇచ్చిన రుణాన్ని బకాయి మొత్తాలతో తిరిగి వెనక్కి తీసుకోవడం లేదా రుణ వ్యవధిని వేగవంతం చేసి తిరిగి చెల్లింపులు జరపాలని అడిగే అధికారం ఎప్పుడైనా కంపెనీ కలిగి ఉంటుంది. ఆ నోటీసులో పేర్కొన్న వ్యవధిలోపు బకాయిలు చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన పక్షంలో ఆభరణాలను వేలం ద్వారా విక్రయించడం జరుగుతుంది.

4. ఆభరణాల తాకట్టు/చెల్లింపుల సమయంలో ఒరిజినల్ గోల్డ్ రసీదును లోన్ క్లోజ్ చేసేటప్పుడు తప్పనిసరిగా బ్రాంచ్‌లో అందజేయాల్సి ఉంటుంది. లేని పక్షంలో ఆభరణాలు విడుదల చేయడం జరగదు. ఒకవేళ ఆ ఒరిజినల్ రసీదు పోగొట్టుకున్నట్టు అయితే రుణగ్రహీత వెంటనే ఆ విషయాన్ని కంపెనీకి లిఖితపూర్వకంగా తెలియజేయాల్సి ఉంటుంది. మొత్తం బకాయిలున్నీ క్లియర్ చేసి ఒరిజినల్ లోన్ రసీదును బ్రాంచ్‌లో అందజేసిన తర్వాతే రుణగ్రహీత లేదా వారి అధీకృత ప్రతినిధి మాత్రమే ఆభరణాలను విడిపించుకోగలుగుతారు.

5. అన్ని రకాల చెల్లింపులకు కంప్యూటర్ ద్వారా జారీ చేసే రసీదులను మాత్రమే కంపెనీ జారీ చేస్తుంది. ఏ రకం చెల్లింపులకు కూడా మ్యానువల్ రసీదులు జారీ చేయడం జరగదు. ఒకవేళ చెల్లింపులను బ్రాంచ్ వెలుపల స్వీకరించినట్టు అయితే రుగ్రహీత రిజస్టర్ చేసుకున్న మొబైల్ నెంబరుకు వెంటనే చెల్లింపు అందుకున్నట్టు ఎస్ఎంఎస్ పంపించడం జరుగుతుంది.

6. రుణగ్రహీత తీసుకున్న రుణానికి సంబంధించి అమల్లో ఉన్న నియమనిబంధనలు సవరించడం సహా వడ్డీ రేటు మరియు/లేదా కొత్త ఛార్జీలు/ఫీజులు (ముందు తేదీ నుంచి వర్తించేలా) విధించే అధికారం కంపెనీ కలిగి ఉంటుంది. **ఈ విషయాన్ని రుణం తీసుకునేటప్పుడు రుణగ్రహీత కంపెనీకి ఇచ్చిన మొబైల్ నెంబర్ లేదా ఈమెయిల్‌కు ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా (వారికి అర్థమయ్యే భాషలో) తెలియజేయడం జరుగుతుంది. అట్టి సూచనలను అందుకున్న 7 రోజుల్లోపు వివాదం తెలియజేయకపోతే అట్టివాటిని అందజేసినట్టుగా, అందుకున్నట్టు, అంగీకరించినట్టుగా భావించడం జరుగుతుంది.** ఫోన్ నెంబర్/ఈమెయిల్ ఐడీ/అడ్రస్‌లో మార్పు చోటుచేసుకుంటే వాటిని రుణగ్రహీత వెంటనే లిఖితపూర్వకంగా కంపెనీకి తెలియజేయాల్సి ఉంటుంది. అలా చేయని పక్షంలో అట్టి సమాచారాన్ని అందుకోలేదని చెప్తే దానికి కంపెనీ బాధ్యత వహించదు.

7. నిధుల ఖర్చు, లావాదేవీల ఖర్చు, రిస్క్ ప్రీమియం, ఈక్విటీపై అంచనా వేసే కనీస రాబడిని వంటి ఖాతా సంబంధిత అంశాలను లెక్కించి UNIMONI వడ్డీ రేటు నమూనా ఆధారంగా వడ్డీ రేటును నిర్ణయించడం జరిగింది. రిస్క్‌కు సంబంధించి మేము సమగ్ర విధానంలో లెక్కిస్తాం. రుణగ్రహీతల శ్రేణిలో ఎటువంటి వివక్ష చూపడం జరగదు, కాని ప్రతీ రుణానికి దానికి తగినట్టుగా వడ్డీ రేటు నిర్ణయించడం జరుగుతుంది.

8. నిర్దేశిత రుణవ్యవధిలోపు వడ్డీ, ఇతర ఛార్జీలతో కలిపి రుణాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన పక్షంలో, అతను/ఆమె కంపెనీ దగ్గర వారు తాకట్టుపెట్టిన ఆభరణాలపై ముందుకు వెళ్లేందుకు కంపెనీకి అధికారమిచ్చినట్టుగా భావించడం జరుగుతుంది. వేలానికి ముందే బకాయిలు చెల్లించాలని రుణగ్రహీతకు కంపెనీ రిజిస్టర్డ్ నోటీసు పంపిస్తుంది. ఆ తర్వాత దినపత్రికలో దాన్ని ప్రచురిస్తుంది. ఆ ప్రక్రియను కంపెనీకి చెందిన అధీకృత అధికారులు నిర్వహిస్తారు. వేలం వేసిన తర్వాత కూడా రుణగ్రహీత కంపెనీకి ఇవ్వాల్సిన మొత్తం ఏమైనా ఉంటే చెల్లించేందుకు రుణగ్రహీత ఇందుమూలంగా అంగీకరిస్తున్నట్టు. లేనిపక్షంలో అట్టి మిగులు మొత్తాన్ని తిరిగి పొందేందుకు న్యాయపరమైన ప్రక్రియ చేపట్టేందుకు కంపెనీకి అధికారం ఉంది. అంతే కాదు అట్టి దానికి ఒక్కో నోటీసుకు రూ.50/- చొప్పున భారాన్ని రుణగ్రహీత భరించాల్సి ఉంటుంది.

9. రుణగ్రహీత సహేతుక సమయమని అంగీకరించే 7 రోజుల గడువు రుణగ్రహీతకు ఇచ్చి ఆ తర్వాత వేలానికి కంపెనీ సమాచారమిస్తుంది. ఇట్టి వేలాన్ని రెండు దినపత్రికల్లో ఇందులో ఒకటి అక్కడి ప్రాంతీయ భాష మరొకటి జాతీయ దినపత్రికలో ప్రకటన జారీ చేయడం ద్వారా సాధారణ ప్రజానీకానికి వేలం గురించి కంపెనీ తెలియజేస్తుంది.

10. కంపెనీకి రుణగ్రహీత రుణబకాయి ఉన్నన్నాళ్లు, రుణమొత్తంలో 25% కంపెనీ దగ్గర మార్జిన్ ఉండేలా రుణగ్రహీత వ్యవహరించాల్సి ఉంటుంది. కొలెటరల్‌గా చూపే ఆస్తి విలువ అట్టి కొలెటరల్ మార్కెట్ విలువ ప్రకారం ఉండాలి. మార్జిన్/కొలెటరల్ ఏ సమయంలో ఇవ్వాలనేది కంపెనీ తెలియజేస్తుంది, అట్టిదానికి రుణగ్రహీత అంగీకరిస్తున్నారు. అట్టి మార్జిన్/కొలెటరల్ ముగిసిన తర్వాత ఏ రూపంలో జరిపే చెల్లింపులైనా తిరస్కరించే హక్కు కంపెనీ కలిగి ఉంటుంది.

11. పైన పేరా నెంబర్ 8లో పేర్కొన్నదానికి సంబంధం లేకుండా, ఒకవేళ మార్జిన్ గనక 20% దిగువకు పడిపోతే, ఆభరణాలను బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఏర్పాటు ద్వారా సమీప భవిష్యత్‌లో ఏ దశలోనైనా, వ్యవధి గడువు తీరక ముందు కూడా అమ్మే హక్కు కంపెనీ కలిగి ఉంటుంది. మార్జిన్ కట్టేందుకు రుణగ్రహీతకు 7 రోజుల సమయాన్ని రుణగ్రహీతకు ఇచ్చి, ఇట్టి వ్యవధి సహేతుకమని రుణగ్రహీత కూడా అంగీకరిస్తున్నారు, అట్టి గడువు ముగిసిన తర్వాత వేలం ప్రక్రియను కంపెనీ చేపడుతుంది.

12. తాకట్టు పెట్టే ఆభరణాలపై సర్వహక్కులు రుణగ్రహీతకే చెంది ఉండాలి, ఇతరులెవరికి దానిపై హక్కు, ఆసక్తి లేదా క్లెయిమ్ ఉండరాదు. అట్టి వాటిని తాకట్టు పెట్టేందుకు సంపూర్ణ అధికారం రుణగ్రహీతకు ఉండాలి. ఆభరణాల యాజమాన్యహక్కుకు సంబంధించిన ఏదైనా హాని చోటుచేసుకుంటే అట్టిదానివలన తలెత్తే హాని, ఖర్చు, పరిణామాలను కంపెనీకి రుణగ్రహీత చెల్లించాల్సి ఉంటుంది.

13. మీ రుణాన్ని, మీ బంగారు ఆభరణాలను (సెక్యూరిటీగా తాకట్టు పెట్టినవి) ఏదైనా అడ్వాన్సు/రుణాల కోసం ఏదేని వ్యక్తి/కంపెనీ/బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు బదిలీ చేయడం, అమ్మడం లేదా మీ రుణంపై తనకున్న అన్ని హక్కులను అసైన్ చేసే అధికారం కంపెనీ కలిగి ఉంది. ఇట్టి విషయం రుణగ్రహీతకు కూడా తెలుసు, దానికి దీని ద్వారా సమ్మతి తెలియజేస్తున్నారు.

14. ఈ రుణం కోసం తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల ధర రిస్క్ కోసం ఆప్షన్స్ కాంట్రాక్ట్‌లోకి ప్రవేశించేందుకు కంపెనీకి రుణగ్రహీత అధికారమిస్తున్నారు, అట్టి ఆప్షన్ కాంట్రాక్టుకు సంబంధించిన దామాషా ప్రీమియం చెల్లించేందుకు అంగీకరిస్తున్నారు.

15. తాకట్టు పెట్టిన ఆభరణాలన్నింటికి కంపెనీ బీమా చేయిస్తుంది. కాని, ఆభరణాలకు సంబంధించి ఏదైనా నాణ్యత లేదా తయారీ కారణంగా ఏదైనా నష్టం సంభవిస్తే అట్టి దానికి కంపెనీ బాధ్యత వహించదు. కాని, అట్టిది కంపెనీ లేదా దాని ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా చోటుచేసుకుంటే దానికి కంపెనీ బాధ్యత వహిస్తుంది.

16. తప్పుడు ఆధారాలతో రుణం పొందారని కంపెనీ భావించినప్పుడు రుణ వ్యవధికి ముందు ఏ సమయంలోనైనా రుణాన్ని వెనక్కి తీసుకునే హక్కు కంపెనీ కలిగి ఉంటుంది. అలా డిమాండ్ చేసిన వెంటనే రుణబకాయి మొత్తాన్ని వడ్డీతో సహ చెల్లించి తాకట్టు పెట్టిన బంగారాన్ని రుణగ్రహీత విడిపించుకోవాలి.

17. డీఫాల్ట్ అయిన సందర్భంలో మరియు/లేదా లోన్ వివరాలు సహ అన్ని నియమనిబంధనలకు కట్టుబడి ఉండేందుకు రుణగ్రహీత ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు. అట్టిదానికి సంబంధించి కోర్టు లేదా తగిన వేదిక ద్వారా పరిష్కారం పొందే హక్కు UNIMONI కలిగి ఉంటుంది.

18. రుణానికి సంబంధించి (a) రుణం కోసం మరియు తిరిగి చెల్లింపులకు సంబంధించిన దరఖాస్తు (b) వడ్డీతో సహ రుణ రికవరీ, తిరిగి పొందేందుకు (c) సెక్యూరిటీ అమలు చేసేందుకు (d) పన్ను బకాయిల వసూలు, సెక్యురిటీకి సంబంధించి, సెక్యూరిటీని బీమా చేయించేందుకు ప్రభుత్వం విధించే లెవీలు తిరిగి రాబట్టుకునేందుకు అయ్యే ఖర్చులను రుణగ్రహీత భరించాల్సి ఉంటుంది. అలాగే పాలనా ఛార్జీలు, వడ్డీ పన్ను, సర్వీసు ట్యాక్స్ డ్యూటీలు (స్టాంప్ డ్యూటీ సహా), జీఎస్టీ, (ప్రభుత్వం లేదా ఏదైనా ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు విధించేవి అవి ఏ రూపంలో ఉన్నా ) అన్ని కూడా రుణగ్రహీత చెల్లించాల్సి ఉంటుంది.

19. బకాయిపడిన మిగులు మొత్తంపైన చక్రవడ్డీ విధించడం జరుగుతుంది. స్వీయ విచక్షణపై అపరాధ వడ్డీ రేటును ఏ సమయంలోనైనా మార్చే, సవరించే అధికారం కంపెనీ కలిగి ఉంటుంది.

20. చట్టపరమైన నిబంధనల అమలు మరియు/లేదా నియంత్రణా అవసరాల నిమిత్తం తాను తీసుకున్న లేదా తీసుకోబోతున్న రుణ సదుపాయం/లోన్లకు సంబంధించి ఏదేని/మొత్తం సమాచారం మరియు/లేదా డేటాను కంపెనీ అనుబంధ సంస్థలు, క్రెడిట్ బ్యూరో, క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, డేటా బ్యాంక్ లేదా ఏదేని ప్రభుత్వ లేదా నియంత్రణ ప్రాధికార సంస్థలు/సంస్థలు/శాఖలకు వెల్లడించేందుకు, అందించేందుకు కంపెనీకి రుణగ్రహీత అధికారమిస్తున్నారు.

21. సమాచారం పంపించేందుకు దరఖాస్తుపై ఒకే అడ్రస్ ఉండాలి. అడ్రస్‌లో మార్పు ఉంటే దాన్ని కంపెనీకి లిఖితపూర్వకంగా అందజేసి దానికి రసీదు పొందాలి.

22. పోస్టు/కొరియర్/రిజిస్టర్డ్ పోస్టు విత్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ/ఈమెయిల్/టెలికమ్యూనికేషన్/ఎస్ఎంఎస్ సహా ఈ పేర్కొన్న వాటికే పరిమితం కాకుండా ఒకటి లేదా అనేక మార్గాల ద్వారా రుణగ్రహీతలతో కంపెనీ కమ్యూనికేట్ చేస్తుంది. కంపెనీ ఏదైనా

కమ్యూనికేషన్ పంపించినట్టు అయితే అది పూర్తి అయినట్టు, అట్టి దాన్ని రుణగ్రహీత అందుకున్నట్టు, దానికి రుణగ్రహీత అంగీకరిస్తున్నట్టు, అట్టి దానిని అడ్రస్/నెంబర్ మార్పు కారణంగా అందుకోవడంలో ఆలస్యమైనదని సహా ఏ కారణాలతోనూ ఎట్టి పరిస్థితుల్లోనూ సవాల్ చేయనని అంగీకరిస్తూ రుణగ్రహీత హామీ ఇస్తున్నారు.

23. . ఈ లోన్ ద్వారా అందుకున్న రుణాన్ని బంగారం కొనడానికి, గోల్డ్ బులియన్, బంగారు ఆభరణాలు, బంగారు కాయిన్లు, గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్) యూనిట్లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్ యూనిట్లు సహా ఏ రూపంలోనూ బంగారం కొనడానికి ఉపయోగించనని రుణగ్రహీత నిర్ధారిస్తున్నారు.

24. వడ్డీ చెల్లింపు గుర్తు చేయడం, మరియు/లేదా కంపెనీకి సంబంధించిన ఇతర ఉత్పత్తుల గురించి తెలియజేసేందుకు ఎస్ ఎంఎస్/కాల్ అందుకునేందుకు రుణగ్రహీతకు ఎటువంటి అభ్యంతరం లేదు.

25. రుణం ఇచ్చేందుకు బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుంచి కంపెనీ రుణం స్వీకరించిందనే విషయం రుణగ్రహీతకు తెలుసు. కాబట్టి, అట్టి బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుంచి బకాయి చెల్లింపు కోసం నేరుగా అట్టి బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుంచి నోటీసులు అందుకున్నట్టు అయితే, అట్టి చెల్లింపు జరిపిన పక్షంలో కంపెనీకి రుణగ్రహీత చెల్లింపు బాధ్యతల నుంచి విముక్తులవుతారు.

26. రుణ మంజూరు చేయడం ద్వారా తాకట్టు పెట్టిన బంగారం 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగినదని కంపెనీ నిర్ధారించడం లేదు అంగీకరించడం లేదు. తాకట్టు పెట్టిన ఆభరణాల స్వచ్ఛతపై అనుమానం కలిగినా లేదా అవి నకిలీవని తెలిసినా వాటి స్వచ్ఛతను సరైన మార్గాల ద్వారా స్వతంత్రంగా పరీక్షించేందుకు కంపెనీకి అధికారం ఉంది. ఆ వచ్చే ఫలితాలకు రుణగ్రహీత కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. కంపెనీకి నష్టం కలుగకుండా వెంటనే రుణాన్ని, వడ్డీతో సహా వెంటనే చెల్లించాల్సి ఉంటుంది. అలా చెల్లింపు జరపడంలో విఫలమైన పక్షంలో నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు చట్టపరంగా తగిన చర్యలు చేపట్టేందుకు కంపెనీకి అధికారం ఉంది.

27. ఈ రుణం పొందేందుకు సంబంధించిన అన్ని పత్రాలు, ఇతర పత్రాలను తమకు అర్థమయ్యే భాషలో వినిపించి వాటికి వివరించడం జరిగింది రుణగ్రహీత ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.

28. నిర్దేశించిన నియమనిబంధన పత్రాల కాపీనీ అందుకున్నట్టు రుణగ్రహీత నిర్ధారిస్తున్నారు.

29. అవసరాన్ని బట్టి ఈ రుణపత్రాల్లోని నియమనిబంధనలను మార్చేందుకు UNIMONIకి అధికారం ఉందని అట్టి దానిని నాకు UNIMONI తెలియజేస్తుందని నేను ఇందుమూలంగా అంగీకరిస్తున్నాను.

30. రుణగ్రహీత ఒకవేళ ముందస్తుగానే రుణబకాయి మొత్తాన్ని పూర్తిగా తిరిగి చెల్లించాలని భావిస్తే అట్టిదానికి మిగిలిన అసలుపై 0.25% ముందస్తు ముగింపు ఛార్జీని రుణగ్రహీత చెల్లించాల్సి ఉంటుంది.

31. రుణగ్రహీత తాను తీసుకున్న రుణ సదుపాయానికి సంబంధించిన సమాచారాన్ని లేదా డేటాను క్రెడిట్ ఇన్ఫార్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్ మరియు/లేదా ఆర్‌బీఐ లేదా ఇతర చట్టబద్ధసంస్థలు ధ్రువీకరించిన ఏజెన్సీలకు వెల్లడించేందుకు కంపెనీకి ఇందుమూలంగా రుణగ్రహీత తమ సమ్మతిని తెలియజేస్తున్నారు.

32. ఈ రుణానికి సంబంధించి ఏదైనా వివాదం తలెత్తినట్టు అయితే అట్టి దానిని ది ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ చట్టం, 1996 ప్రకారం కంపెనీ నియమించే ఏకైక మధ్యవర్తిని మాత్రమే సంప్రదించాలి. ఈ మధ్యవర్తి ఉండే ప్రదేశం ఎర్నాకుళం. ఈ లావాదేవీలు ఎర్నాకుళం కోర్టుల ప్రత్యేక న్యాయపరిధిలోనే ఉంటాయి.

33. **వ్యవధి ముగిసి మూసేయని కేసులపై అసలు మొత్తంపై 11.88% వార్షిక రేటుతో అపరాధ వడ్డీ వసూలు చేయడం జరుగుతుంది.**

34. **డీఫాల్ట్ ఖాతాదారులకు డ్యూ తేదీ ముగిసిన నాటి నుంచి రోజువారీగా 3.6% వార్షిక రేటు లెక్కన అపరాధ వడ్డీ విధించడం జరుగుతుంది.**

35. ఈ రుణానికి సంబంధించిన నియమ నిబంధనలను నేను పూర్తిగా చదివి అర్థం చేసుకొని అంగీకరిస్తున్నాను. అట్టి కాపీ నాకు అందజేయబడింది. పైన పేర్కొన్న ఆభరణాలు నా సొంతమని నేను ఇందుమూలంగా తెలియజేస్తున్నాను. ఆభరణాల్లో రాళ్లు ఫిక్స్ చేసి ఉన్నాయి. వాటిలో వేటికేనా మార్కెట్ విలువ ఉండకపోవచ్చు. పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం రుణాన్ని వడ్డీతో కలిపి తిరిగి చెల్లిస్తానని నేను అంగీకరిస్తున్నాను. పైన పేర్కొన్న నియమనిబంధనలన్నీ నాకు వివరించడం జరిగింది, వాటికి నేను అంగీకరిస్తున్నాను.

36. రుణాలకు వర్తించే సరైన ప్రాక్టీస్ కోడ్ కంపెనీ వెబ్‌సైట్: www.unimoni.in లోనూ అందుబాటులో ఉంది.

**ప్రదేశం :** **ఖాతాదారు సంతకం : .........**

**తేదీ :**